క్లుప్తంగా

ఆలయానికి రూ.21 లక్షల ఆదాయం

తిరుమలగిరి(జగ్గయ్యపేట): గ్రామంలోని వాల్మీకోద్భవ వెంకటేశ్వర స్వామి ఆలయంలోని కానుకల హుండీ ద్వారా రూ.21,73,.782 లక్షల ఆదాయం వచ్చిందని ఇన్‌చార్జ్ ఏసీ జయప్రకాష్ బాబు పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో గురువారం కానుకల హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుబ్రహ్మణ్యం, దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఫణికుమార్, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గురజాడ జయంతి



గండ్రాయి(జగ్గయ్యపేట): సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు జయంతిని గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయన జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు గురజాడ వేషధారణలో సూక్తులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నేలవెల్లి రమేష్‌బాబు, జ్యోతికుమారి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



కంచికచర్ల : విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించటంతో పాటు పలు క్రీడల్లో మంచి మెరుగైన తర్ఫీదు ఇస్తున్నామని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గనిఆత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులను అభినందించారు. ఈ మేరకు హెచ్‌ఎం మాట్లాడుతూ ఇటీవల మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్, యోగా పలు ఆటల్లో మంచి ప్రతిభ కనపర్చి నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. మొత్తం 28 మంది విద్యార్థులు తమ ప్రతిభ కనపర్చి పాఠశాలకు పేరు తీసుకువచ్చారని అన్నారు. పీడీ నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు): ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బి. జ్యోతి బ్రహ్మం అన్నారు. గురువారం గ్రామంలో ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 30 వరకు ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి రోగుల వివరాలు సేకరిస్తారన్నారు. అనంతరం మెడికల్ క్యాంప్‌లు నిర్వహించి రోగులకు పరీక్షలతో పాటు మందులు అందిస్తారన్నారు. ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

నేడు మైలవరంలో ఉచిత వైద్యశిబిరం

మైలవరం: స్థానిక తారకరామానగర్‌లో విజయవాడ స్వర సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో గుడ్ హోప్ గాస్పెల్ మినిస్ట్రీస్ పాస్టర్ టి.జయపాల్ సహకారంతో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు స్థానిక స్వర పాలీక్లినిక్ కోఆర్డినేటర్ చాట్ల వీరాస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్లు సీహెచ్ రత్నకాంత్, సీహెచ్ ఆదిత్య, గౌతమి.. ఉచితంగా వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇస్తారని పేర్కొన్నారు.

24న లక్ష్మీగణపతి ఆలయంలో శాంతి కల్యాణం

మైలవరం: నూజివీడు రోడ్డులోని శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో శ్రీలక్ష్మీ గణపతి నవరాత్రులు పురస్కరించుకుని ఈ నెల 24వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం, మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతి రోజూ రాత్రి 7.45 గంటలకు నక్షత్ర హారతి జరుగుతుందని పేర్కొన్నారు.

అలరించిన గానామృతం

గంపలగూడెం: వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా గురువారం పలుప్రాంతాల్లో నాలుగోరోజు వేడుకలను ఘనంగా జరిపారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. గంపలగూడెం గాంధీసెంటర్ వద్ద శిబిరంలో మహిళలు శ్రీసంపత్ గణపతి కళ్యాణ గానామృతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం

ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు



కంచికచర్ల అరుంధతీనగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు

కంచికచర్ల : కంచికచర్ల పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. స్థానిక అరుంధతీ నగర్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అవసరమైన తాగునీరు, రహదారుల అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తగిన నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. అన్ని వార్డుల్లో ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులు చేపడతామని వివరించారు. అరుంధతీనగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి జిల్లా పరిషత్ నుంచి రూ.18 లక్షల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. ఆనిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే పట్టణంలోని వసంతకాలనీ, మోడల్ కాలనీ, ఇందిరా కాలనీ, ప్రణీత కాలనీ, సంజీవ్‌నగర్, అంబేడ్కర్ నగర్‌లలో పలు అభివృద్ధి పనులు చేశామని వివరించారు. వసంతకాలనీ, మోడల్ కాలనీ, ఇందిరా కాలనీ, ప్రణీత కాలనీల్లో ఇళ్లపై 33 కేవీ హైటెన్షన్ వైర్లు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని, దీంతో పలువురికి తీవ్రగాయాలు కాగా కొంతమంది ప్రాణాలు కోల్పోయారంటూ కొందరు తమ దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. వెంటనే సీఎం జగన్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లామన్నారు. తగిన చర్యలకై తక్షణమే నిధులు మంజూరు చేయటంతో విద్యుత్ వైర్లను తొలగించామని గుర్తు చేశారు. కంచికచర్లలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పట్టణ ప్రజలు అనేక సమస్యలు తమకు విన్నవించారని, ఆ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి వేల్పుల సునీత, జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, ఉప సర్పంచి వేమా సురేష్‌బాబు, ఎంపీటీసీ సభ్యులు నన్నపనేని నరసింహారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాడుగుల మధుబాబు, నాయకులు దేవరకొండ గురవయ్య, మేకల బాబు, శ్రీనివాసరావు, శివనాయక్, ఎం. పాండు, ఎంపీడీఓ కే బాలశంకరరావు, పంచాయతీ కార్యదర్శి మీర్జావలి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గణపతి ఉత్సవాలు

నందిగామ: నియోజకవర్గ వ్యాప్తంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. నాలుగో రోజైన గురువారం చవితి పందిళ్లలో ప్రత్యేక పూజలు జరిగాయి. పట్టణంలోని వాసవి మార్కెట్‌లో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడి విగ్రహం వద్ద పలు రకాల విశేష పూజలతో పాటు లోక శాంతిని కాంక్షిస్తూ హోమాధి కార్యక్రమాలు నిర్వహించారు. ముక్కోటి మండపంలో ఏర్పాటు చేసిన పర్యావరణ గణపతి వద్ద స్వామివారికి విశేష పూజలు జరిగాయి. వీటితోపాటు పట్టణంలోని పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన చవితి పందిళ్లలో సామూహిక పూజలతోపాటు పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని మాగల్లు గ్రామంలో జరిగిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ ప్రారంభించారు.



నందిగామ పట్టణంలోని వాసవీ మార్కెట్లో భారీ గణనాథుడి విగ్రహం



పేటలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన మండపంలో ఎమ్మెల్యే ఉదయభాను



కంచికచర్ల మోడల్ కాలనీలో పూజలు చేస్తున్న కమిటీ సభ్యులు, భక్తులు



పేటలోని మంగలి బజారులో పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉదయభాను

జగ్గయ్యపేట: నియోజకవర్గ వ్యాప్తంగా గణపతి నవరాత్రులు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. గురువారం వినాయక పందిళ్లలో ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చనలతో పాటు విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. వేదాద్రి యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఆవరణలో గణనాథుడికి ఈవో ప్రత్యేక పూజలు చేశారు. తిరుమలగిరి, షేర్‌మహ్మద్‌పేట, అనుమంచిపల్లి, గౌరవరం గ్రామాల్లో మండపాల్లో నిర్వాహకులు అన్నదానం చేశారు. పట్టణంలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ సమీపంలోని బ్రాహ్మణ బజార్‌లోని వినాయక పందిరిలో అర్చకుడు సాయిచార్యులు ఆధ్వర్యంలో గణపతి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

పెనుగంచిప్రోలు: చవితి నవరాత్రుల సందర్భంగా నాలుగో రోజు గురువారం పందిళ్లలో గణేష్ విగ్రహాలకు విశేష పూజలతో పాటు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీతిరుపతమ్మవారి ఆలయంలో నవరాత్రుల వేడుకలు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో కొన్ని విగ్రహాల నిమజ్జనాలు కొనసాగాయి.

వీరులపాడు: మండలంలోని పెద్దాపురం, జయంతి, జుజ్జూరులతో పాటు ఆయా గ్రామాలలో ప్రధాన కూడళ్లు, ఆలయాలలో కొలువుదీరిన గణనాథులకు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. నిమజ్జన కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. జుజ్జూరు గ్రామంలోని పోస్టాఫీస్ వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూ ప్రసాదానికి వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన ఓర్సు తిరుపతిరావు రూ.26 వేలకు దక్కించుకున్నారు. కంచికచర్ల మండలం కీసర మునేటిలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు తమ్మిశెట్టి కొండలరావు, తమ్మిశెట్టి భద్రం, ఓర్సు తిరుపతిరావు, తమ్మిశెట్టి నరసింహారావు, తమ్మిశెట్టి గోపి, ఉప్పుతోళ్ల రామకృష్ణ, తమ్మిశెట్టి చిన్న వీరయ్య, పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట అర్బన్: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో గురువారం నాలుగో రోజు పలు మండపాల్లో కొలువై ఉన్న గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాల వద్ద భక్తులు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మండపంలో ఎస్ఐ బీవీ రామారావు ఆధ్వర్యంలో, రైతుబజారులో ఏర్పాటు చేసిన మండపంలో ఈవో కేవీ.రమణ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో ప్రభుత్వ పీఏలు సుధాకర్, శ్రీనివాసబాబు, ఎమ్మెల్యే ఉదయభాను వ్యక్తిగత కార్యదర్శులు అంజనీ ప్రసాద్, గోపి, నాగరాజు, పీఆర్‌వో సతీష్ పాల్గొన్నారు. స్థానిక పుగాకు సందులో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పసుపులేటి గోపి, జేపీ శ్రీను ఏర్పాటుచేసిన గణేష్ మండపంలోని పూజా కార్యక్రమంలో మంగలి బజారులో వైఎస్సార్ సీపీ యూత్ సభ్యులు కమటాల సతీష్, గడ్డం శ్రీకాంత్, మందుల తేజ ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉదయభాను పాల్గొన్నారు. స్థానిక చెరుకూరి బజారులో టీమ్‌స్టే అండర్ ఉదయభాను యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపంలో పూజలు నిర్వహించారు.

కంచికచర్ల : మండలంలోని అన్ని గ్రామాల్లో చలువ పందిళ్లు వేసి గణేషుని ఉత్సవ విగ్రహాలను భక్తులు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. కంచికచర్లలోని నెహ్రూబొమ్మ సెంటర్, పెట్రోలు బంక్‌సెంటర్, పశువుల ఆసుపత్రి రోడ్డు, నన్నపనేని బజార్, తీగెల బజార్, రామాలయం పెద్ద బజార్, హనుమాన్‌పేట, పోలీస్ స్టేషన్ సెంటర్, వసంతకాలనీ, మోడల్‌కాలనీ, ప్రణీత కాలనీ, తదితర ప్రాంతాల్లో కమిటీ సభ్యులు చలువ పందిళ్లు వేసి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని కీసరలో శ్రీ శివ శంకర శివాలయం, ఆంజనేయస్వామి, వినాయకుని ఆలయాల్లో కమిటీ సభ్యులు మాజీ సర్పంచి పరిటాల వీరభద్రరావు, పరిటాల రాము, ఉగ్ర నరసింహారావు, కుక్కల నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులు ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి విశేష పూజలు చేశారు. మండలంలోని మున్నలూరు, కునికెనపాడు పరిటాల, గండేపల్లిలో కమిటీ సభ్యులు వినాయకుని ఉత్సవ విగ్రహాలు పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. సీఐ నాగేంద్రకుమార్, ఎస్ఐ సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు నన్నపనేని నరసింహారావు, వేమా సురేష్‌బాబు, డీ గురవయ్య, పూర్ణచంద్రరావు, సర్పంచి వేల్పుల సునీత, వేల్పుల శ్రీనివాసరావు, తహసీల్దార్ శంకరబాబు, తదితరులు విశేష పూజలు చేశారు.



పెనుగంచిప్రోలు పాత సినిమాహాల్ సెంటర్‌లో గణనాథుడు



నందిగామ పట్టణంలో శాంతి హోమం

అమ్రితసాయి ఇంజినీరింగ్ కళాశాలలో...

మండలంలోని పరిటాల అమ్రితసాయి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం స్వామి విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు ఫెర్రీ తరలించారు. స్వామి వారి లడ్డూ వేలం నిర్వహించారు. ఈ లడ్డూని సీఎస్‌సీ విభాగం కైవసం చేసుకుంది. కార్యక్రమంలో కళాశాల సీఈఓ డాక్టర్ కే సాయి మనోజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పీ చిరంజీవి, పలు విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట బ్రాహ్మణ బజారులో గణనాథునికి పూజలు చేస్తున్న మహిళలు



పరిటాల అమ్రితసాయి ఇంజినీరింగ్ కళాశాలలో లడ్డూతో సీఈఓ సాయి మనోజ్, తదితరులు

తప్పులు లేని ఓటరు జాబితా నిర్వహణకు సహకరించాలి



రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఆర్డీవో రవీంద్రరావు

నందిగామ: నియోజకవర్గ పరిధిలో ఓటరు జాబితాతో పాటు పలు పోలింగ్ స్టేషన్ల మార్పుకు సంబంధించి స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో గురువారం ఆర్డీవో ఏ రవీంద్రరావు అన్ని రాజకీయ పక్షాల నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఖచ్చితమైన, తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం కావాలంటే అన్ని రాజకీయపక్షాల సహకారం అవసరమన్నారు. నియోజకవర్గంలో మొత్తం 222 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వాటిలో 20 పోలింగ్ స్టేషన్ల లొకేషన్ మార్చనున్నట్లు తెలిపారు. లోకేషన్ మారబోయే పోలింగ్ స్టేషన్లు, అందుకు కారణాలను రాజకీయ పార్టీల నాయకులకు ఆర్డిఓ వివరించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు, పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అత్యవసరమైన పనులు గుర్తించండి



మాట్లాడుతున్న లోహిదాస్, పక్కన ఎంపీపీ గాంధీ, జెడ్పీటీసీ నాగమణి, సర్పంచ్

పెనుగంచిప్రోలు: మండలంలో ముఖ్యమైన, అత్యవసరమైన పనులను అధికారులు గుర్తించాలని హైదరాబాద్ ఎన్‌ఐఆర్‌డి (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్) అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జీవీ కృష్ణ లోహిదాస్ అన్నారు. ఆస్పిరేషనల్ బ్లాక్ కింద నీతిఅయోగ్ ద్వారా మండలం ఎంపికైనందున గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఆలోచన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మార్కపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రొఫెసర్ మాట్లాడుతూ కొన్ని రకాల సూచికల్లో రాష్ట్రంలో 15 వెనుకబడిన మండలాలను గుర్తించగా వాటిలో పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండాలు ఉన్నాయన్నారు. ఈమండలాల్లో 5 విభాగాల్లో 39 సూచికలను పరిశీలించి వేటిలో వెనుకపడ్డామో గుర్తించి అన్నిటిలో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను చిత్తశుద్ధితో, పారదర్శకంగా అధికారులు అమలు చేయాలన్నారు. మండలాన్ని ఉన్నతంగా నిలిపితే నీతిఅయోగ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కూడా అధికారులకు మంచి గుర్తింపు వస్తుందన్నారు. సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు పూట్ల నాగమణి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, ఎంపీడీఓ ఎస్‌వీ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రవికుమార్, ఏఎస్‌డబ్ల్యూవో గణేష్‌బాబు, సీడీపీఓ లక్ష్మీభార్గవి, ఎంఈఓ డి.రవీంద్ర, పీఆర్ ఏఈ సుందరరామయ్య, పశువైద్యాధికారి అనిల్, ఏపీఓ తిరుపతయ్య, ఏపీఎం రాజారావు, వైద్య సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తే మేలు



బహుమతులు అందజేస్తున్న ఎంఈవో చిట్టిబాబు

చిల్లకల్లు(జగ్గయ్యపేట): విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఎంఈవో చిట్టిబాబు పేర్కొన్నారు. స్థానిక ఎంఈవో కార్యాలయంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం, విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం-2023 (బెంగుళూరు) సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు 'చిరుధాన్యాలు సూపర్ ఫుడ్' అనే అంశంపై గురువారం సెమినార్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు, స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే పోటీల్లో పాల్గొనేందుకు విద్యార్థులు ఆసక్తి చూపాలన్నారు. అనంతరం తపోవన్ విద్యాలయానికి చెందిన ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జ్యోతిక, వెన్యశ్రీ, తృతీయ స్థానంలో నిలిచిన చేగు విద్యార్థి అష్రీఫ్, నాలుగో స్థానం సాధించిన అనూషలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సైన్స్ కోఆర్డినేటర్ సుదానంద్, తపోవన్ ప్రిన్సిపాల్ సుధీర్, ఉపాధ్యాయులు రవికుమార్, విజయలక్ష్మి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో మంచి ఆరోగ్యం



ప్రజెంటేషన్ కార్యక్రమంలో ఎంఈఓ, ఉపాధ్యాయులు, విద్యార్థులు

పెనుగంచిప్రోలు: చిరు ధాన్యాల ఆహారంతో మంచి ఆరోగ్యం వస్తుందని ఎంఈఓ డి.రవీంద్ర అన్నారు. గురువారం స్థానిక కేవీఆర్ జెడ్పీ హైస్కూల్‌లో 'మిల్లెట్ ది సూపర్ ఫుడ్' అంశంపై నేషనల్ సైన్స్ సెమినార్‌లో భాగంగా విద్యార్థులకు మండల స్థాయిలో ప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఆరోగ్యానికి, ఆహారానికి అవినాభావ సంబంధం ఉందనే దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఈఏడాది సిరి ధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు. ప్రజెంటేషన్‌లో నాలుగు పాఠశాలలు పాల్గొనగా శివాపురం యూపీ పాఠశాలకు చెందిన భూక్యా లక్ష్మీప్రసన్నను ఎంపిక చేశారు. ఈమె శనివారం విజయవాడ లయోలా కళాశాలలో జరిగే జిల్లా స్థాయి ప్రజెంటేషన్‌లో పాల్గొంటుందన్నారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం పి.సునీల్‌కుమార్, సైన్స్ ఉపాధ్యాయుడు ముక్కా సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన విద్యార్థుల ఆటల పోటీలు



గంపలగూడెంలో త్రోబాల్ ఆడుతున్న విద్యార్థినులు

గంపలగూడెం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న తిరువూరు నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు గురువారం సాయంత్రం ముగిశాయి. చివరి రోజు బాలబాలికలకు నిర్వహించిన అథ్లెటిక్స్‌లో తిరువూరు, విస్సన్నపేట, ఏ కొండూరు, గంపలగూడెం మండలాల నుంచి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పరుగుపందెం, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్, డిస్క్‌త్రో, మూడు కిలోమీటర్ల నడక పోటీ పెట్టారు. ఇక్కడ మూడు రోజులుగా జరిగిన పోటీల్లో అండర్-14, 17 విభాగాల్లో నియోజకవర్గ స్థాయిలో బాలబాలికలకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, టెన్నికాయిట్, బాల్‌బ్యాడ్మింటన్, షటిల్, త్రోబాల్, యోగా, అథ్లెటిక్స్ విభాగాల్లో తిరువూరు నియోజవర్గ స్థాయిలో పోటీ జరిగింది. వీటిలో ప్రతిభ చూపిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి జట్లకు ఎంపిక చేశారు. తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ గుర్రం గోపాలరావు, మండల కన్వీనర్ అంజియ్య, కో-కన్వీనర్ రాంబాబు ఆధ్వర్యంలో పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పోటీలు నిర్వహించారు.

పరిసరాల శుభ్రతతో దోమల ఉధృతిని అరికట్టాలి



సూచనలు చేస్తున్న డెప్యూటీ డీఎంహెచ్‌వో ఆశ

నూజివీడు: పరిసరాలను శుభ్రంగా ఉంటే దోమల ఉధృతిని అడ్డుకోగలమని నూజివీడు డెప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ దయాల ఆశ అన్నారు. మండలంలోని ముక్కొల్లుపాడులో నిర్వహిస్తున్న ఫీవర్ సర్వేను, వైద్య శిబిరాన్ని గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆశ మాట్లాడుతూ దోమకాటుతో జ్వరాలు ఉధృతమవుతున్నాయని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. మురుగు నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం, వర్షం నీరు నిల్వ ఉండకుండా చూడటం, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. అప్పుడే దోమల బెడదను పూర్తిగా తగ్గించవచ్చన్నారు. తప్పనిసరిగా దోమ తెరలను వాడాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని తెలిపారు. దిగవల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు చిరుధాన్యాలపై పోటీలు



గంపలగూడెంలో విద్యార్థులకు సెమినార్

గంపలగూడెం: నేషనల్ సైన్స్ సెమినార్‌లో భాగంగా విద్యార్థులకు గురువారం గంపలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోటీ నిర్వహించారు. మండల పరిధిలోని 8, 9, 10 తరగతుల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మిల్లెట్స్-ఏ సూపర్ ఫుడ్, ఏడైట్ ఫ్యాడ్ అంశంపై పోటీ నిర్వహించారు. ప్రథమస్థానంలో గంపలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి కొంగల మాధురి, ద్వితీయ స్థానంలో నెమలి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన రావుల రమ తేజస్విని, తృతీయ స్థానంలో కేజీబీవీ విద్యార్థి శ్రీకాకుళపు మహేశ్వరి నిలిచారు. వీరు ఈ నెల 23న జరిగే జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారని ఎంఈఓ పీవీడీఎల్ నరసింహారావు తెలిపారు. మండల కో ఆర్డినేటర్ కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు బి.కిరణ్ కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరువూరు: జాతీయ సైన్స్ సెమినార్‌లో భాగంగా గురువారం తిరువూరు మండల స్థాయి పోటీలు నిర్వహించారు. తొమ్మిది పాఠశాలల నుంచి 9 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో నాగార్జున స్కూల్ విద్యార్థిని డీటీఎల్ మహిమ మండల ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో శ్యాంసుందర్ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

చాట్రాయి: కోటపాడు, చిత్తపూరు, చనుబండ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను గురువారం నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్ పరిశీలించారు. చనుబండ హైస్కూల్లోని 3వ బూత్ ఉన్న గది శిథిలావస్థలో ఉండడంతో మరో గదిలోకి మార్చాలంటూ అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విశ్వనాథరావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముసునూరు: పోలింగ్ బూత్‌ల ఏర్పాట్లపై బీఎల్వోలు యుద్ధప్రాతికన చర్యలు తీసుకోవాలని నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్ ఆదేశించారు. మండలంలోని గోపవరంలో వ్యవసాయ సొసైటీ నుంచి ఎంపీ ప్రాథమిక పాఠశాలకు మార్చనున్న 98 వ నంబరు పోలింగ్ బూత్‌ను గురువారం ఆయన పరిశీలించారు. మండలంలో తహసీల్దార్ దాసరి సుధ ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటర్ల సవరణ, ఆధార్‌లింక్ తదితర ప్రక్రియలను పరిశీలించారు. అనంతరం ముసునూరు హైస్కూల్లో శుక్రవారం జరుగనున్న మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీ రాజానాయన, ఎంపీడీఓ జి.రాణి, ఈఓపీఆర్డీ సత్యనారాయణ, కార్యాలయ పర్యవేక్షకుడు సాయిరాము, వీఆర్వోలు, బీఎల్వోలు పాల్గొన్నారు.